# ANDHRA PRADESH ROLLER SKATING ASSOCIATION

Regd.No. 78/2015

**Affiliated to: Roller Skating Federation of India**

**Sports Authority of Andhra Pradesh & Andhra Pradesh Olympic Association**

| President | General Secretary | Treasurer |
|---|---|---|
| CA J. Sudhakar Reddy | P. Thomasaiah | CA AnirbanPal |
| Member, ITAT (Retd.) | 8121877367 | 9866622751 |


15-11-2025

ప్రియమైన APRSA కుటుంబ సభ్యులకు,

ముందుగా మన అసోసియేషన్ ప్రెసిడెంట్ గారు శ్రీ సుధాకర్ రెడ్డి గారికి మన అందరి తరపున మాటలలో వ్యక్తపరచలేని అభినందనలు తెలియజేస్తున్నాను.

మన మిత్రుడు, నిబద్ధతతో, క్రమశిక్షణతో, నిజాయితీతో, ఎంత కష్టమైనా ఇష్టపడి పనిచేసే శ్రీ భగీరథ్ గారు RSFI సెక్రటరీగా ఎన్నిక కావడానికి శ్రీ సుధాకర్ రెడ్డి గారు చేసిన పోరాటం ప్రతి అడుగులోనూ ప్రణాళికాబద్ధంగా సాగింది. ఆయన సాధించిన విజయాలు ఎదుటివారికి ఊహకు అందని విధంగా నిలిచాయి. ఈ విజయానికి మీకు హృదయపూర్వక ధన్యవాదాలు సార్.

గత 25 సంవత్సరాల APRSA అనుభవంలో RSFI లోని ప్రెసిడెంట్, సెక్రటరీలు రాష్ట్ర అసోసియేషన్లను లెక్క చేయకుండా, వారి ఇష్టనుసారం కొనసాగించారు. ఈ అవమానాలు, ఆర్థిక అవకతవకలు, జవాబుదారీతనం మీద మనం ప్రశ్నించడం మొదలుపెట్టినప్పటి నుండి RSFI ప్రెసిడెంట్, గత సెక్రటరీలకు అది నచ్చలేదు.

వారు శ్రీ భగీరథ్ గారిని జనరల్ సెక్రటరీ పదవి నుంచి తొలగించడానికి, 63వ నేషనల్ మన దగ్గర జరగకుండా ఆపడానికి చేసిన ప్రయత్నాలను మనం సమర్థవంతంగా, పక్కా ప్రణాళికతో ఎదురించి రెండు అద్భుత విజయాలు సాధించాం.

1. శ్రీ భగీరథ్ గారిని తొలగించే ప్రయత్నాన్ని అడ్డుకోవడం
2. 63వ నేషనల్‌ను మన దగ్గర జరగకుండా ఆపే ప్రయత్నాన్ని విఫలమయ్యేలా చేయడం

ఈ విజయానికి సహకరించిన మన అసోసియేషన్ మిత్రులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇప్పుడు 63వ నేషనల్స్ విజయవంతం చేయడం మన తక్షణ కర్తవ్యం. మీ అందరి సహకారంతో మరొకసారి మన ప్రతిభను చూపించి, 2027లో జరగబోయే ఆసియన్ ఛాంపియన్షిప్ కోసం గట్టిగా ప్రయత్నిద్దాం.

అభినందనలతో,

పూదోట తోమసయ్య

జనరల్ సెక్రటరీ


Flat no 502, Dwarka Towers, Dwarka Nagar, Guntur - 522034, Andhra Pradesh.
M: 81218 77367, email: apskating@gmail.com **Visit us on www.rollersportsap.org**